# IGNITE PHYSICS GUESS QUESTIONS LIST (TELUGU medium)

**FROM PHYSICAL SCIENCE FOR A.P. SSC MARCH 2017**

## పదవ తరగతిలో ఉత్తీర్ణతకు సులభ మార్గం

## సులభంగా అధిక మార్కులు మరియు మంచి గ్రేడు సాధించడం ఎలా ?

ఆంధ్రప్రదేశ్ నందు 2017 మార్చి నందు నిర్వహింపబోవు పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ కు ఒక ప్రత్యేకత ఉంది. ఎందుకనగా సి.సి.ఇ. విధానంలో జరుపతలపెట్టిన మొట్ట మొదటి పబ్లిక్ ఎగ్జామ్స్ ఇవి. అన్ని విషయాలతో పాటు భౌతిక శాస్త్రం ప్రశ్న పత్రం తీరు కూడా మారనుంది.

అయితే ఈ ప్రశ్నపత్రం తీరు విద్యార్థులకు కొత్తేమీ కాదు. వారు గతంలో 8,9 తరగతులలో అనుసరించిన విధానమే కనుక పెద్దగా ఇబ్బంది ఉండక పోవచ్చును. కొత్తదనమంతా ఉపాధ్యాయులకే. ఎందుకంటే పదవ తరగతి ప్రశ్న పత్రం తీరు మారుతుంది, ప్రశ్నల స్వభావం మారుతుంది అనే భావన ఉపాధ్యాయులది మాత్రమే. విద్యార్థులకు ఇవేవీ కొత్తగా అనిపించవు.

గతంలో ఎగ్జామ్స్ అనగానే ముఖ్యమైన ప్రశ్నలను గుర్తించడం, వాటిని బాగా నేర్చుకోవడం జరుగుతుంది. అయితే సి.సి.ఇ. విధానంలో ఆ అవకాశం లేదు. ఏ అంశం నుండి ప్రశ్నలను ఇస్తారో అంచనా ఉండదు. ఎలాంటి ప్రశ్నలు ఇస్తారో అసలు తెలీదు. ఏ రూపంలో ప్రశ్నలు ఇస్తారో కూడా అవగాహన ఉండదు. ఇలాంటి సందర్భములో ముఖ్యమైన ప్రశ్నల జాబిత తయారు చేయడం చాలా కష్టంతో మరియు సాహసంతో కూడినది అవుతుంది. అయినప్పటికీ ఒక అంచనాతో కొన్ని ప్రశ్నల జాబిత ను మాగ్జిమమ్ ప్రాబబిలిటీ క్వశ్చన్స్ లిస్ట్ పేరుతో తయారు చేయబడినది. వాటిలో నుండి తిరిగి ఎంపిక చేయబడిన గెస్ క్వశ్చన్స్ లిస్ట్ తయారు చేయబడినది.

అయితే ఈ జాబిత బాగా చదువ గలిగే పిల్లలను తప్పు దారి పట్టించడం కోసం ఎంత మాత్రమూ కాదు. వారు ఈ జాబిత ను అనుసరించవలసిన ఆవశ్యకత లేదు. అనుసరించినప్పటికీ వీటితో బాటుగా అదనపు ప్రశ్నలను కూడా ప్రాక్టీస్ చేయవలసి ఉంటుంది. ముఖ్యంగా నెమ్మదిగా అభ్యసించే విద్యార్థుల కొరకు ఈ జాబిత తయారు చేయబడినది. అయినప్పటికీ వారికీ కూడా ఈ జాబిత పూర్తి భరోసా ఇవ్వగలిగేది కాకపోవచ్చును. అయితే ఎగ్జామ్స్ ముందు రోజున ఉండే తక్కువ సమయంలో అన్ని ప్రశ్నలను చదివే సమయం ఉండదు కనుక ఆ సమయంలో ఈ ప్రశ్నలను తప్పక చదువుకోగలిగితే మంచి ఫలితం ఉండవచ్చునని అభిప్రాయం.

ముఖ్యంగా విద్యార్థులు ప్రశ్నపత్రం సరళిని అర్థం చేసుకోవాలి. ప్రశ్నపత్రం స్వభావం.

| | | | |
|---|---|---|---|
| Section – 1 | 2 Physics Questions | 2 Chemistry Questions | 4 x 1 = 4 Marks (1,2,3,4) |
| Section – 2 | 3 Physics Questions | 2 Chemistry Questions | 5 x 2 = 10 Marks (5,6,7,8,9) |
| | (OR) | | |
| | 2 Physics Questions | 3 Chemistry Questions | 5 x 2 = 10 Marks (5,6,7,8,9) |
| Section – 3 | 1 Physics Question | 1 Physics Question | 4 x 1 = 4 Marks (10A/10B) |
| | 1 Chemistry Question | 1 Chemistry Question | 4 x 1 = 4 Marks (11A/11B) |
| | 1 Physics Question | 1 Chemistry Question | 4 x 1 = 4 Marks (12A/12B) |
| | 1 Physics Question | 1 Chemistry Question | 4 x 1 = 4 Marks (13A/13B) |
| Section – 4 | 10 Physics Questions (MCQ) | 10 Chemistry Questions (MCQ) | 20 x ½= 10 Marks (14 to 33) |

ప్రశ్నలు పాఠాల వారీగా ఖచ్చితత్వం ఉండదు. విద్యా ప్రమాణాల వారీగ ఖచ్చితత్వం ఉంటుంది.

విద్యా ప్రమాణం - 1 16 Marks
విద్యా ప్రమాణం - 2 4 Marks
విద్యా ప్రమాణం - 3 6 Marks
విద్యా ప్రమాణం - 4 6 Marks
విద్యా ప్రమాణం - 5 4 Marks
విద్యా ప్రమాణం - 6 4 Marks

మొత్తం మీద ప్రశ్న పత్రం నుండి సాధించగల గరిష్ట మార్కులు 40. అయినప్పటికీ ప్రశ్న పత్రం తయారీలో అంతర్గత ఎంపిక (ఇంటర్నల్ ఛాయిస్) 4 అదనపు ప్రశ్నలతో కలిపి 56 మార్కులకు సరిపడే ప్రశ్నలు ఇవ్వబడతాయి.

అందులో ఫిజిక్స్‌నుండి 27 మార్కులకు కెమిస్ట్రీ నుండి 29 మార్కులకు ప్రశ్నలు

లేదా

ఫిజిక్స్ నుండి 29 మార్కులకు కెమిస్ట్రీ నుండి 27 మార్కులకు ప్రశ్నలు ఇవ్వబడతాయి.

IGNITE PHYSICS THINK BETTER
ignitephysics.weebly.com

అంటే విద్యార్థి ఒక్క విభాగం ఫిజిక్స్ గానీ లేదా కెమిస్ట్రీ గానీ బాగా ప్రిపేర్ అయితే గరిష్ఠంగా 23 నుండి 25 మార్కులను సాధించవచ్చును. మార్కుల కేటాయింపులో ప్రతి పాఠానికి సమాన ప్రాధాన్యత కల్పించాలన్న నిబంధన ఉంది. ఆ ప్రకారం ప్రతి పాఠం నుండి 4 మార్కులకు ప్రశ్నలు ఇవ్వబడాలి. అయితే పేపర్ సెట్టర్ ఈ నిబంధన ఖచ్చితంగా పాటించక పోయినప్పటికీ అన్ని పాఠాలకు తగిన న్యాయం చేయవలసిన అవసరం ఉంది. కనుక ప్రతి పాఠం నుండి కనిష్ఠంగా 3 మార్కులకు గరిష్ఠంగా 5 మార్కుల కు ప్రశ్నలను ఇచ్చే ప్రయత్నం చేయవచ్చును. ఈ విధంగా ఆలోచిస్తే ఏ పాఠంనుండీ కూడా రెండు 4 మార్కుల ప్రశ్నలు రావడానికి అవకాశం లేదు.

12 వ ప్రశ్న లో విద్యా ప్రమాణం - 3 కు సంబంధించి ప్రయోగాలు లేదా కృత్యాలను మాత్రమే ప్రశ్నలుగా అడగాలి. అవి ఒక ప్రశ్న ఫిజిక్స్ నుండి మరో ప్రశ్న కెమిస్ట్రీ నుండి ఇవ్వబడాలి. కెమిస్ట్రీ విభాగాన్ని పరిగణనలోకి తీసుకుంటే పరమాణూ నిర్మాణం లో పదార్థాలను వేడి చేస్తే రంగులు ఏర్పడతాయనే ప్రయోగం తప్ప మరేమీ లేవు. అది కూడా 4 మార్కులకు ఇవ్వదగిన ప్రశ్న కాదు. ఒక్క మార్కు లేదా బిట్స్ లో రావచ్చు. మూలకాల వర్గీకరణలో ప్రయోగాలు లేవు. రసాయన బంధంలో ప్రయోగాలు లేవు. లోహశాస్త్రం లో చేయదగిన ప్రయోగం ఇనుము త్రుప్పు పట్టుటకు అవసరమైన కారకాలు ప్రయోగం మాత్రమే. కార్బన్ సమ్మేళనాలు పాఠంలో చెప్పుకోదగిన ప్రయోగాలు లేవు. కనుక ప్రయోగాలు రసాయన చర్యలు, ఆమ్లాలు క్షారాలు పాఠాల్లో నుండి రావాలి. వాటిలో పరిశీలిస్తే కాల్షియం కార్బోనేట్ వియోగ చర్య, లెడ్ నైట్రేట్ వియోగ చర్య, నీటి విద్యుద్విశ్లేషణ చర్య, కాపర్ సల్ఫేట్ ఇనుపమేకు లతో రసాయన స్థానభ్రంశ చర్య, లెడ్ నైట్రేట్ పొటాషియం అయొడైడ్‌లతో ద్వంద్వ వియోగ చర్య, జింక్ ముక్కలపై HCl చర్య, కార్బోనేట్స్ లేదా బై కార్బోనేట్స్ పై HCl చర్య, ఆమ్లాలు/క్షారాల విద్యుద్వాహకత ప్రయోగం, స్ఫటిక జలం ప్రయోగం.
వీటి నుండి తప్పక ఒక ప్రశ్న రావాలి.

13 వ ప్రశ్న లో విద్యా ప్రమాణం - 5 కు సంబంధించి పటాలను గీయమని అడిగే ప్రశ్నలుగా ఉంటాయి. అవి ఒక ప్రశ్న ఫిజిక్స్ నుండి మరో ప్రశ్న కెమిస్ట్రీ నుండి ఇవ్వబడాలి. కెమిస్ట్రీ విభాగాన్ని పరిగణనలోకి తీసుకుంటే పరమాణు నిర్మాణంలో విద్యుత్ అయస్కాంత వర్ణపటం, s, p, d – ఆర్బిటాళ్ళ ఆకృతులు, ఆర్బిటాళ్ళ శక్తి క్రమాన్ని చూపే మాయిలర్ పటము తప్ప మరేమీ లేవు. మూలకాల వర్గీకరణలో పటాలు లేవు. రసాయన బంధంలో అణు ఆకృతులు ఉన్నాయి. కానీ చాలా ఉన్నాయి. అవి సాధారణంగా ఇవ్వకపోవచ్చు. ఇచ్చినా ఇవ్వవచ్చును. ముఖ్యంగా సంకరీకరణం ద్వారా మీథేన్, బోరాన్ ట్రై ఫ్లోరైడ్, బెరిలియం క్లోరైడ్, అమ్మోనియా, నీరు అణువుల ఆకృతులు. లోహశాస్త్రంలో ప్లవన ప్రక్రియ, అయస్కాంత వేర్పాటు, బ్లాస్ట్ కొలిమి, రివర్బరేటరీ కొలిమి. కార్బన్ దాని సమ్మేళనాలు పాఠంలో చెప్పుకోదగిన పటాలు లేవు. డైమండ్, గ్రాఫైట్ నిర్మాణాలు అడుగకపోవచ్చు. ఇక రసాయన చర్యలు, ఆమ్లాలు క్షారాలు పాఠాల్లో పరిశీలిస్తే కాల్షియం కార్బోనేట్ వియోగ చర్య పటం, నీటి విద్యుద్విశ్లేషణ చర్య పటం, కాపర్ ఆక్సైడ్ క్షయకరణ చర్య పటం, జింక్ ముక్కలపై HCl చర్య పటం, కార్బోనేట్స్ లేదా బై కార్బోనేట్స్ పై HCl చర్య పటం, ఆమ్లాలు లేదా క్షారాల విద్యుద్వాహకత ప్రయోగం పటం, స్ఫటిక జలం ప్రయోగం పటం.
వీటి నుండి తప్పక ఒక ప్రశ్న రావాలి.

10, 11 ప్రశ్నలు ఒకటి పూర్తిగా ఫిజిక్స్ నుండి మరొకటి పూర్తిగా కెమిస్ట్రీ నుండి రావాలి. సాధారణంగా విద్యా ప్రమాణం-2 నుండి ఈ ప్రశ్నలు అడుగక పోవచ్చును. విద్యా ప్రమాణం- 1 నుండి గానీ విద్యా ప్రమాణం - 4 నుండి గానీ అడుగడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

రసాయన శాస్త్రంలో విద్యా ప్రమాణం -4 నుండి ఇవ్వదగిన 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యంగా $Fe_2O_3 + 2 Al \rightarrow 2 Fe + Al_2O_3$ ఆక్సీకరణం, క్షయకరణం, చర్య రకాలకు సంబంధించిన ప్రశ్నలు, ఆమ్ల క్షార తటస్థ పదార్థాల సూచికలతో చర్యలు పట్టికను పూర్తి చేయుట, వివిధ పదార్థాల $P^H$ విలువల పట్టిక - ప్రశ్నలు, మూలకం ఎలక్ట్రాన్ విన్యాసం — సంఖ్య, పేరు, సంకేతం, వేలన్సీ ఎలక్ట్రాన్ల సంఖ్య, సంయోజకత... ప్రశ్నలు, దత్తాంశం : వివధ మూలకాల ఎలక్ట్రాన్ విన్యాసాలు— గ్రూపు, పీరియడ్, బ్లాక్, లోహమా, పాల్గొనే బంధం.......... వంటి ప్రశ్నలు, ఆనయాన్లు, కేటయాన్ల పట్టిక -వాటితో అయానిక పదార్థాల ఫార్ములాలను క్రిస్ క్రాస్ పద్ధతిలో వ్రాయడం, ముడి ఖనిజాలు మరియుధాతువుల పట్టిక. ధాతువుల రకం, వాటిని గాఢ పరచు ప్రక్రియలకు సంబంధించిన ప్రశ్నలు. మొదలైనవి.

రసాయన శాస్త్రంలో విద్యా ప్రమాణం-1 నుండి ఇవ్వదగిన 4 మార్కుల ప్రశ్నలు రసాయన వియోగ చర్య, స్థానభ్రంశ చర్యల భేదాలు, రసాయన స్థానభ్రంశ చర్య, ద్వంద్వవియోగ చర్యల భేదాలు, క్వాంటం సంఖ్యల మధ్య భేదాలు (n, , $m_l$, $m_s$), అయానిక మరియు సమయోజనీయ పదార్థాల మధ్య భేదాలు, సంకలన చర్యలు, ప్రతిక్షేపణ చర్యల మధ్య భేదాలు, రసాయన సమీకరణాలను తుల్యం చేయడం, ఆఫ్‌బౌ నియమం ఉదాహరణతో వివరించండి, హుండ్ నియమం ఉదాహరణతో వివరించండి, గ్రూపులు మరియు పీరియడ్ లలో ధర్మాల మార్పు (i) పరమాణు వ్యాసార్థం (ii) అయనీకరణ శక్తి (iii) ఋణవిద్యుదాత్మకత (iv) లోహ ధర్మం, నవీన ఆవర్తన పట్టిక లక్షణాలు, సంకరీకరణం ద్వారా $BF_3$ ఏర్పాటును వివరించండి, సంకరీకరణం ద్వారా $BeCl_2$ ఏర్పాటును వివరించండి, ధాతువును గాఢపరిచే పద్ధతులు, సబ్బు యొక్క శుభ్రపరిచే గుణం, సమజాత శ్రేణి - లక్షణాలు

IGNITE PHYSICS THINK BETTER
ignitephysics.weebly.com

ఈ విధంగా ఆలోచిస్తే కొన్ని ముఖ్యమైన ప్రశ్నలను సరియైన రీతిలో ఎంపిక చేసుకుని చక్కగా చదువుకుంటే సులభంగా 25 మార్కులను సాధించే అవకాశం ఉంది. అలాగే వీటితో పాటుగా ఫిజిక్స్ నుండి కూడా తక్కువలో తక్కువ కొన్ని ముఖ్యమైన ప్రశ్నల జాబిత రూపొందించుకుని చదువుకోవడం మంచిది.

(జాబిత ఈ దిగువ నియమాల అనంతరం ఇవ్వబడినది.)

మరలా గుర్తుంచుకోండి. ఇది కేవలం అంచనా మాత్రమే. ఇలాగే ప్రశ్న పత్రం ఉండాలన్న నిబంధన ఏదీ లేదు. వీటితో బాటుగా మిగిలిన ప్రశ్నలను కూడా నేర్చుకోవాలి. వీటికి ప్రాధాన్యత ఇవ్వాలి.

## ఎగ్జామ్ వ్రాసేటపుడు పాటించవలసిన నియమాలు / సూత్రాలు

ప్రశ్నల సంఖ్యలు ఖచ్చితంగా , సరిగ్గా వేయాలి.
ఓ ప్రశ్న సంఖ్య వ్రాసి, వేరో ప్రశ్న సమాధానాన్ని వ్రాయకూడదు.
ప్రశ్నలకు సమాధానాలు మాత్రమే వ్రాయాలి. అంతే తప్ప ప్రశ్నలను వ్రాయకూడదు.
ప్రశ్న పత్రం ఇవ్వగానే ముందుగా అన్ని ప్రశ్నలను చదివి, బాగా సమాధానం వ్రాయగల ప్రశ్నలను ఎంపిక చేసుకోవాలి.
ఎంపిక చేసుకున్న ప్రశ్నలకు సమాధానాలను ముందుగా వ్రాయాలి.
ఆ తరువాత మిగిలిన ప్రశ్నలలో ఆలోచించి ఏ ప్రశ్నను వదలివేయకుండా సంబంధిత సమాధానాలను వ్రాయాలి.
సమాధానాలను ముక్తాయింపుగా కాకుండా పూర్తి వాక్యాలలో వ్రాయాలి.
అభినందన ప్రశ్నలకు సంబంధిత అంశాన్ని కొద్దిగా వివరించి ఆ తరువాత అభినందన వ్రాయాలి.
అంచనా వేసే/ఊహించి వ్రాసే ప్రశ్నలకు కూడా సంబంధిత అంశాన్ని కొద్దిగా వివరించి ఆ తరువాత అభిప్రాయం వ్రాయాలి
ప్రయోగాలు లేదా కృత్యాలకు పరికరాల జాబిత, విధానం, ఫలితం, జాగ్రత్తలు వ్రాయాలి.
సమాచార విశ్లేషణ ప్రశ్నలలో సందిగ్ధపు ప్రశ్న ఒకటి ఉంటుంది. కనుక వ్రాసే ముందు సరిచూసుకుని వ్రాయాలి.
సమస్యలు సాధించవలసి వస్తే దత్తాంశం, సూత్రం, ప్రతిక్షేపణ, ఫలితం లకు ప్రాధాన్య ఉంటుంది.
రెండు సమస్యలు రావడానికి అవకాశం ఉంది. కనుక ముఖ్యమైన సమస్యలను సాధన చేసుకున్నవి జాగ్రత్తగా చేయాలి.
దర్పణ, కటక సూత్రాలను వాడి సమస్యలు సాధించేటపుడు సంజ్ఞా సాంప్రదాయం ను అనువర్తింపజేయడం మరచిపోరాదు.
పటాలు గీచేటపుడు స్కేలు, ఎరేజర్, పెన్సిల్ వంటి పరికరాలు తప్పనిసరిగా వాడి చక్కని పటం గీయాలి.
పటాలకు భాగాలను అడిగినా అడుగక పోయినా గుర్తించాలి.
పటాలు గీచేటపుడు దాని అదనంగా ఇవ్వబడిన ప్రశ్నకు సమాధానం మరచి పోకుండా వ్రాయాలి.
పటంలో అదనంగా ఇచ్చే ప్రశ్న భాగాలకు సంబంధించినదై ఉంటే, ఆ భాగాలను మరలా విడిగా వ్రాయాలి.
మంచి చేతి వ్రాతతో వ్రాయాలి. ఒకే రంగు (బ్లూ లేదా బ్లాక్) గల పెన్ తో మాత్రమే వ్రాయాలి.
బిట్స్ సమాధానాలు గుర్తించడం ముఖ్యం. ఎందుకంటే 1 మార్కు ప్రశ్నల కంటే ½ మార్కు బిట్స్ ఇబ్బందిగా ఉంటాయి.
బిట్స్ నందు ఒక సమాధానం సరియైనదని తెలిసినప్పటికీ అన్ని ఆప్షన్స్ ను పరిశీలించాకనే నిర్ణయానికి రావాలి.
ఒక్కోసారి రెండు మూడు ఆప్షన్స్ సరియైనవిగా ఉంటాయి. కనుక తొందరపడి సమాధానాలను గుర్తించరాదు.
పైవన్నీ, పైవేవీ కావు అని ఇచ్చినపుడు ఖచ్చితంగా అదే సమాధానంగా ఉండవలసిన అవసరం లేదు. గమనించాలి.
సమాధానాలు తెలియని ప్రశ్నలను వదలి వేయకుండా సంబంధిత అంశం ఏదో ఒకటి వ్రాయాలి.
ఏ ప్రశ్ననూ వదలి వేయరాదు. ఒక్కోసారి ప్రశ్న తప్పుగా ఉన్నపుడు యాడ్ స్కోర్ ఇవ్వడం జరుగుతుంది.
కనుక అన్ని ప్రశ్నలను ఖచ్చితంగా టచ్ చేయాలి. దేనిని వదలి పెట్టరాదు.
ఛాయిస్ ఇవ్వబడిన ప్రశ్నలలో రెండింటికీ సమాధానాలు తెలిసి ఉంటే రెంటినీ వ్రాయడం మంచిది. మేలవుతుంది.
ముఖ్యమైన సూత్రాలను చదువుకోవాలి. సూత్రాన్ని వ్రాసి పదాలను తెల్పండి అని అడిగే ప్రశ్నలకు ఉపయోగపడతాయి.
ప్రశ్నలకు సమాధానాలు వ్రాయడానికి సమయ పాలన ముఖ్యం
(సమయం చాలా ఉంటుంది. హడావిడిగా వ్రాయకుండా ప్రశాంతంగా ఆలోచించి చక్కని చేతి వ్రాతతో అర్థమయ్యే విధంగా వ్రాయాలి.)

| | | | |
|---|---|---|---|
| 4 మార్కుల ప్రశ్నలు | 4 x 15 నిమిషాలు | = | 60 నిమిషాలు |
| 2 మార్కుల ప్రశ్నలు | 5 x 5 నిమిషాలు | = | 25 నిమిషాలు |
| 1 మార్కుల ప్రశ్నలు | 4 x 5 నిమిషాలు | = | 20 నిమిషాలు |
| 20 బిట్స్ | 20 x 2 నిమిషాలు | = | 40 నిమిషాలు |

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

॥ శుభం భూయాత్ ॥

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

# IGNITE PHYSICS GUESS QUESTIONS LIST (telugu medium)

**FROM PHYSICAL SCIENCE FOR A.P.SSC MARCH 2017**

## రసాయన శాస్త్రం - విద్యాప్రమాణం -1 ప్రశ్నలు

**(భేదాలు / వివరించడం/ఉదాహరణలు ఇవ్వడం/వర్గీకరించడం)**

1. రసాయన వియోగ చర్య , స్థానభ్రంశ చర్యల భేదాలు
2. రసాయన స్థానభ్రంశ చర్య, ద్వంద్వవియోగ చర్యల భేదాలు
3. ఆక్సీకరణం , క్షయకరణం మధ్య భేదాలు
4. క్వాంటం సంఖ్యల మధ్య భేదాలు (n, , $m_l$, $m_s$)
5. ఆర్బిట్, ఆర్బిటాళ్ళ మధ్య భేదాలు
6. అయానిక, సమయోజనీయ పదార్థాల మధ్య భేదాలు
7. భస్మీకరణం, భర్జనం ల మధ్య భేదాలు
8. సంకలన చర్యలు, ప్రతిక్షేపణ చర్యల మధ్య భేదాలు
9. రసాయన సమీకరణాలను తుల్యం చేయడం
10. అవక్షేప చర్యలు-సూర్య కాంతి చర్యలు
11. తటస్థీకరణ చర్య
12. ఆమ్ల/క్షారాలను నీటిలో కలపడం
13. సువాసన సూచికలు
14. స్వేదన జలం విద్యుద్వాహకతను ప్రదర్శించదు.ఎందుకు?
15. ప్లాంక్ సమీకరణం - ప్లాంక్ స్థిరాంకం
16. ఇంద్ర ధనుస్సు - అవిచ్ఛిన్న వర్ణ పటం
17. ఆఫ్‌బౌ నియమం ఉదాహరణతో వివరించండి
18. హుండ్ నియమం ఉదాహరణతో వివరించండి
19. పౌలి నియమము
20. గ్రూపులు, పీరియడ్లలో ధర్మాల మార్పు
    (i) పరమాణు వ్యాసార్థం (ii) అయనీకరణ శక్తి
    (iii) ఋణవిద్యుదాత్మకత (iv) లోహ ధర్మం
21. నవీన ఆవర్తన పట్టిక లక్షణాలు
22. మెండలీఫ్ పట్టికలో లోపాలు
23. సంయోజక ఎలక్ట్రానులు మాత్రమే బంధాలలో పాల్గొంటాయి. ఎందుకు?
24. సంకరీకరణం ద్వారా $BF_3$ ఏర్పాటును వివరించండి
25. సంకరీకరణం ద్వారా $BeCl_2$ ఏర్పాటును వివరించండి
26. NaCl , $CaCl_2$ అణువులు ఏ విధంగా ఏర్పడతాయి ?
27. ధాతువును గాఢపరిచే పద్ధతులు
28. ద్రగలనం
29. సబ్బు యొక్క శుభ్రపరిచే గుణం
30. సమజాత శ్రేణి - లక్షణాలు

## రసాయన శాస్త్రం - విద్యాప్రమాణం-2 ప్రశ్నలు

**(ప్రశ్నించడం/పరికల్పన చేయడం)**

1. C + $O_2$ → $CO_2$ ఒక రసాయన సంయోగ చర్య అని అవగాహన కల్పించుటకు ప్రశ్నలు తయారు చేయండి
2. పాల వ్యాపారి పాలకు తినే సోడా (బలహీన క్షారం) ను కలుపగలడు. కారణాన్ని ఊహించి వ్రాయండి.
3. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ను గాలి దూరని సంచులలో నిల్వ చేస్తారు. కారణాన్ని ఊహించి వ్రాయండి.
4. K మరియు L కర్పరాలలో అధిక శక్తిగల కర్పరం ఏది?
5. $1s^0\ 2s^2\ 2p^4$ ఈ విన్యాసం వ్రాయడంలో ఏ నియమాన్ని ఉల్లంఘించడం జరిగింది. కారణాన్ని తెలిపి, సరిచేయండి.
6. Mg తో సమాన ధర్మాలు కలిగిన ఒక మూలకం పేరు తెల్పండి. ఎలా అంచనా వేయగలిగారు ?.
7. 9 మరియు 19 పరమాణు సంఖ్య కలిగిన మూలకాల స్థానాలు ఆవర్తన పట్టికలో ఎక్కడ ఉంటాయో ఊహించండి.
8. X పరమాణు సంఖ్య 13 , Y పరమాణు సంఖ్య 17. X,Y ల వల్ల ఏర్పడే సమ్మేళనానికి ఫార్ములాను ఊహించండి.
9. అయానిక పదార్థాలకు, సమయోజనీయ పదార్థాల కంటే అధిక ద్రవీభవన స్థానాలు ఉంటాయి. కారణాన్ని వ్రాయండి.
10. అణువుల యొక్క బంధశక్తులు, బంధకోణాలు వాని రసాయన ధర్మాలను అంచనా వేయడంలో ఏ విధంగా ఉపయోగపడతాయి?
11. X యొక్క ఫార్ములా $C_4H_{10}$ మరియు Y యొక్క ఫార్ములా $C_{10}H_{20}$. ఏది సంకలన చర్యలలో పాల్గొంటుందో ?
12. ఇథనోల్ లో సోడియం ముక్కను వేస్తే ఏమవుతుంది ?

## రసాయన శాస్త్రం - విద్యాప్రమాణం-3 ప్రశ్నలు

**(ప్రయోగాలు / కృత్యాలు)**

1. కాల్షియం కార్బొనేట్ వియోగ చర్య
2. లెడ్ నైట్రేట్ వియోగ చర్య
3. నీటి వియోగ చర్య (విద్యుద్విశ్లేషణ చర్య)
4. కాపర్ సల్ఫేట్ , ఇనుప మేకు లతో స్థానభ్రంశ చర్య
5. లెడ్ నైట్రేట్, పొటాషియం అయొడైడ్‌లతో ద్వంద్వ వియోగ చర్య
6. జింక్ ముక్కలపై HCl చర్య వలన హైడ్రోజన్ వాయువు వెలువడు చర్య
7. కార్బోనేట్స్ / బై కార్బోనేట్స్ పై HCl చర్య వలన కార్బన్ డై ఆక్సైడ్ వాయువు విడుదలయ్యే చర్య
8. ఆమ్లాలు/క్షారాల విద్యుద్వాహకత ప్రయోగం
9. స్ఫటిక జలం ప్రయోగం
10. క్యూప్రిక్ క్లోరైడ్ / స్ట్రాన్షియం క్లోరైడ్ / సోడియం క్లోరైడ్ లను వేడి చేయుట
11. ఇనుమును త్రుప్పు పట్టేలా చేయుటకు దోహదపడే అంశాలు

## రసాయన శాస్త్రం - విద్యాప్రమాణం-4 ప్రశ్నలు

**(సమాచార విశ్లేషణ)**

1. $Fe_2O_3$ + 2 Al → 2 Fe + $Al_2O_3$ ఆక్సీకరణం, క్షయకరణం, చర్య రకాలకు సంబంధించిన ప్రశ్నలు
2. ఆమ్ల క్షార తటస్థ పదార్థాల చర్యలు - (నీలి లిట్మస్, ఎర్ర లిట్మస్, ఫినాప్తలీన్, మిథైల్‌ఆరంజ్ లతో) పట్టికను పూర్తి చేయుట
3. వివిధ పదార్థాల $P^H$ విలువల పట్టిక - దత్తాంశానికి సంబంధించిన ప్రశ్నలు
4. వివిధ ఎలక్ట్రానుల క్వాంటం సంఖ్యలను సూచించే పట్టిక.
5. దత్తాంశం : మూలకం ఎలక్ట్రాన్ విన్యాసం – సంఖ్య, పేరు, సంకేతం, వేలన్సీ ఎలక్ట్రాన్ల సంఖ్య, సంయోజకత... ప్రశ్నలు
6. దత్తాంశం : వివధ మూలకాల ఎలక్ట్రాన్ విన్యాసాలు – గ్రూపు, పీరియడ్, బ్లాక్, లోహమా, పాల్గొనే బంధం..వంటి ప్రశ్నలు

ignitephysics.weebly.com

7. ఆనయాన్లు, కేటయాన్ల పట్టిక - వాటితో అయానిక పదార్థాల ఫార్ములాలను క్రిస్ క్రాస్ పద్ధతిలో వ్రాయడం
8. సంకరీకరణం, అణువులు, బంధ కోణాలు, ఆకృతులు వంటి వివరాల పట్టిక
9. ముడి ఖనిజాలు మరియు ధాతువుల పట్టిక. ధాతువుల రకం, వాటిని గాఢ పరచు ప్రక్రియలకు సంబంధించిన ప్రశ్నలు
10. ఆల్కేనులు, ఆల్కీనులు, ఆల్కైనులు ఫార్ములాల పట్టిక- పాల్గొనే చర్యలు, ఫార్ములా ఊహించడం వంటి ప్రశ్నలు

## రసాయన శాస్త్రం - విద్యాప్రమాణం-5 ప్రశ్నలు

**(పటములు)**

1. కాల్షియం కార్బోనేట్ వియోగ చర్య
2. నీటి వియోగ చర్య (విద్యుద్విశ్లేషణ చర్య)
3. హైడ్రోజన్ ను పంపి కాపర్ ఆక్సైడ్ ను క్షయకరణం చెందించు చర్య
4. జింక్ ముక్కలపై HCl చర్య వలన హైడ్రోజన్ వాయువు వెలువడు చర్య
5. కార్బోనేట్స్ / బై కార్బోనేట్స్ పై HCl చర్య వలన కార్బన్ డై ఆక్సైడ్ వాయువు విడుదలయ్యే చర్య
6. ఆమ్లాలు/క్షారాల విద్యుద్వాహకత ప్రయోగం
7. స్ఫటిక జలం ప్రయోగం
8. s, p, d – ఆర్బిటాళ్ళ ఆకృతులు
9. ఆర్బిటాళ్ళ శక్తి క్రమాన్ని చూపే మాయిలర్ పటము
10. ప్లవన ప్రక్రియ
11. అయస్కాంత వేర్పాటు
12. బ్లాస్ట్ కొలిమి
13. రివర్బరేటరీ కొలిమి

## రసాయన శాస్త్రం - విద్యాప్రమాణం-6 ప్రశ్నలు

**(నిత్యజీవిత వినియోగం/అభినందన)**

1. బంగాళదుంప ముక్కలు గాలిలో ఉంచితే ఏమవుతుంది ? ముందు జాగ్రత్తలు తెల్పండి.
2. బంగాళదుంప చిప్స్ ప్యాకెట్ లో నైట్రోజన్ వాయువును నింపుతారు. నైట్రోజన్ వాయువు ఉపయోగం ఏమిటి ?
3. ఇనుప వస్తువులను ఏ విధంగా భద్రపరుస్తాము ?
4. ఆహార పదార్థాలను గాలి చొరని డబ్బాలలో నిల్వ చేస్తారు.ఎందుకు
5. నిత్యజీవితంలో $P^H$ పాత్ర
6. బ్లీచింగ్ పౌడర్ ఉపయోగాలు
7. వంట సోడా ఉపయోగాలు (తినే సోడా/$NaHCO_3$)
8. బట్టల సోడా ఉపయోగాలు ($Na_2CO_3$)
9. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఉపయోగాలు (POP)
10. ఎలక్ట్రాన్ విన్యాసం యొక్క ఉపయోగాలు (ఎలక్ట్రాన్ విన్యాసం నుండి మనం తెలుసుకోగల అంశాలు)
11. నవీన ఆవర్తన పట్టికలో హైడ్రోజన్ స్థానం పై అభిప్రాయం
12. ఆధునిక ఆవర్తనపట్టిక నిర్మాణంలో ఎలక్ట్రాన్విన్యాసం పాత్ర
13. నిత్య జీవితంలో చేతితో ఏరివేయడం మరియు నీటితో కడగడం అనే ప్రక్రియలను ఎక్కడ ఉపయోగిస్తాము ? ఉదాహరణలు ఇవ్వండి. ధాతువును గాఢత చెందించుటలో ఈ ప్రక్రియలను ఎలా వినియోగించుకోగలం ?
14. నిత్యజీవితంలో ఎస్టర్ల పాత్ర
15. ఆల్కహాల్ వాడకం,సేవనం-ప్రభావాలు -చైతన్య పరిచే చర్యలు

## భౌతిక శాస్త్రం - విద్యాప్రమాణం-1 ప్రశ్నలు

**(భేదాలు / వివరించడం/ఉదాహరణలు ఇవ్వడం/వర్గీకరించడం)**

1. భాష్పీభవనం మరియు మరగడం మధ్య భేదాలు
2. కుంభాకార దర్పణం , పుటాకార దర్పణం మధ్య భేదాలు
3. నిజ ప్రతిబింబం మరియు మిథ్యా ప్రతిబింబం మధ్య భేదాలు
4. విక్షేపణం మరియు పరిక్షేపణం మధ్య భేదాలు
5. ఓమీయ వాహకాలు ,అఓమీయ వాహకాల మధ్య భేదాలు
6. emf మరియు పొటెన్షియల్ భేదముల మధ్య భేదాలు
7. ఎండ సమయాలలో కుక్కలు నాలుకను బయటకు చాపుతాయి. ఎందుకు ?
8. ఫ్రిజ్ నుండి బయటకు తీసిన టమోట పై నీటి బిందువులు ఏర్పడతాయి. ఎందుకు ?
9. పరావర్తన నియమాలు
10. సంజ్ఞా సాంప్రదాయం
11. ఆవర్ధనం
12. ఎండమావులు ఏర్పడు విధము
13. సందిగ్ధ కోణం
14. సంపూర్ణాంతర పరావర్తనం
15. హ్రస్వ దృష్టి వివరించండి. సవరణ ఎలా చేస్తారు ?
16. దీర్ఘ దృష్టి వివరించండి. సవరణ ఎలా చేస్తారు ?
17. కటక సామర్థ్యం
18. బ్యాటరీ పనిచేయు విధానం
19. నిరోధ నియమాలు ($R = \frac{\rho l}{A}$)
20. ఎలక్ట్రిక్ షాక్
21. కిర్చాఫ్ నియమాలు (జంక్షన్ నియమం, లూప్ నియమం)
22. నిరోధాలను శ్రేణి సంధానం చేసినపుడు ఫలిత నిరోధానికి సూత్రము
23. నిరోధాలను సమాంతర సంధానం చేసినపుడు ఫలిత నిరోధానికి సూత్రము
24. అయస్కాంత బలరేఖలు సంవృతాలా ?
25. మోటారు పనిచేసే విధానం
26. A.C. జనరేటర్ పనిచేసే విధానం
27. D.C.జనరేటర్ పనిచేసే విధానం
28. TV దగ్గరకు ఒక దండయస్కాంతాన్ని తీసుకువస్తే ఏమవుతుంది ?
29. అయస్కాంత అభివాహ సాంద్రత - ప్రమాణాలు
30. శక్తిపరివర్తనకు ఉదాహరణలు

## భౌతిక శాస్త్రం - విద్యాప్రమాణం-2 ప్రశ్నలు

**(ప్రశ్నించడం/పరికల్పన చేయడం)**

1. భాష్పీభవనానికి, మరగడానికి మధ్య తేడాలను మీ మిత్రుడు సరిగా గుర్తించలేకపోయాడు. కొన్ని ప్రశ్నలను తయారు చేయండి.
2. ఒక మసి పట్టిన లోహపు గుండును నీటిలో ముంచితే ఏ విధంగా కనబడుతుంది ? (ఊహించండి.)
3. ప్లాస్టిక్ లేకుండా నీటిలో ఈదే చేపను కాల్చడం కష్టం. కారణాలను ఊహించండి.

IGNITE PHYSICS THINK BETTER
ignitephysics.weebly.com

4. గాజుతో చేసిన కుంభాకర కటకం నీటిలో ముంచితే పుటాకార కటకం లాగా ప్రవర్తిస్తుంది. అని దినేష్ అన్నాడు. మీరేమంటారు ?
5. భావన (A): నీటిలో ఉన్న చేపకు ఒడ్డున ఉన్న మనిషి అతని వాస్తవ ఎత్తు కంటే ఎక్కువ ఎత్తుగా కనిపిస్తాడు.
కారణం(R): నీటి నుండి వచ్చే కాంతి కిరణం గాలిలోకి ప్రవేశిస్తే లంబానికి దూరంగా విచలనమవుతుంది.
.... **వివరించండి.**
6. ఆకాశం నీలం రంగులో ఎందుకు ఉంటుంది ?
7. ఎండ సమయంలో ఆకాశం తెలుపు రంగులో ఉంటుంది.ఎందుకు
8. ఉదయం, సాయంత్రం లలో సూర్యుడు ఎర్రగా కనిపిస్తాడు. ఎందుకు ?
9. హై ఓల్టేజి తీగ మీద ఉన్న కాకి కి ఎందుకు షాక్ కొట్టదు ?
10. ఫిలమెంటును టంగ్‌స్టన్ తో తయారు చేస్తారు. ఎందుకు ?
11. ఫ్యూజ్ తయారీలో ఏ పదార్థం ఉపయోగిస్తారు. ఎందుకు ?
12. ఇవ్వబడిన పటాన్ని గమనించండి. అయస్కాంత రేఖలు చూపబడినాయి. విద్యుత్ ప్రవాహదిశను అంచనా వేయండి ?



## భౌతిక శాస్త్రం – విద్యాప్రమాణం-3 ప్రశ్నలు

**(ప్రయోగాలు / కృత్యాలు)**

1. వివిధ పదార్థాలకు వేర్వేరు విశిష్టోష్ణం విలువలు ఉంటాయి -కృత్యం
2. సీసపు గుండ్ల విశిష్టోష్ణాన్ని కనుగొనుట
3. భాష్పీభవన రేటును ప్రభావితం చేయు అంశాల నిరూపణ
4. పరావర్తన నియమాలు ఋజువుపరచుట (సమతల దర్పణం)
5. పుటాకార దర్పణం తో వివిధ వస్తుదూరాలకు ప్రతిబింబ స్థానాలను కనుగొనుట
6. పతన కోణం మరియు వక్రీభవన కోణాల మధ్య సంబంధం (విరళ యానకం నుండి సాంద్ర యానకం లోకి)
7. గాజు దిమ్మె వక్రీభవన గుణకాన్ని కనుగొనుట
8. కుంభాకార కటకం నాభ్యంతరం కనుగొనుట
9. కుంభాకార కటకం తో వివిధ వస్తుదూరాలకు ప్రతిబింబ స్థానాలను కనుగొనుట
10. యానకం మారితే (నీటిలో) కుంభాకార కటక నాభ్యంతరం మారును
11. పట్టక వక్రీభవన గుణకమును కనుగొనుట
12. తరగతి గదిలో ఇంద్రధనుస్సును ఏర్పరచుట (2 కృత్యాలు)
13. ఓమ్ నియమము ప్రయోగాత్మక నిరూపణ
14. వాహకపు పొడవు/మధ్యచ్ఛేద వైశాల్యం/స్వభావం/ఉష్ణోగ్రతల మీద నిరోధం ఆధారపడునని నిరూపించుట
15. ఆయిర్‌స్టెడ్ ప్రయోగం

## భౌతిక శాస్త్రం – విద్యాప్రమాణం-4 ప్రశ్నలు

**(సమాచార విశ్లేషణ)**

1. విశిష్టోష్ణం విలువల పట్టిక- త్వరగా ఉష్ణం గ్రహించేది, ఉష్ణోగ్రత పెరిగేది, వంట పాత్రల తయారీకి ఏం వాడతారు వంటి ప్రశ్నలు
2. ఆవర్ధనం విలువలు Vs ప్రతిబింబ లక్షణాలు మరియు దర్పణాల రకాలు పట్టిక
3. వక్రీభవన గుణకాల పట్టిక – దేనిలో కాంతి నెమ్మదిగా ప్రయాణించును, దేని సందిగ్ధ కోణం తక్కువ వంటి ప్రశ్నలు
4. కుంభాకార కటకంతో ప్రయోగానికి సంబంధించి u, v మరియు f విలువల పట్టిక f ను కనుగొనుట, u మరియు v ల మధ్య సంబంధం ను కనుగొనుట వంటి ప్రశ్నలు .......
5. విశిష్ట నిరోధం విలువల పట్టిక -మంచి విద్యుద్వాహకం, దేని నిరోధం అధికం, ఫిలమెంటు గా దేన్ని వాడతారు వంటి ప్రశ్నలు

## భౌతిక శాస్త్రం – విద్యాప్రమాణం-5 ప్రశ్నలు

**(పటములు)**

1. కిరణ చిత్రాలు గీయుటకు ఉపయోగపడే కిరణాలు(దర్పణాలు)
2. కుంభాకార/పుటాకార దర్పణంతో ప్రతిబింబ స్థానం నిర్ణయించే కిరణ చిత్రాలు
3. గాజు దిమ్మె ద్వారా వక్రీభవనం
4. కిరణ చిత్రాలు గీయుటకు ఉపయోగపడే కిరణాలు (కటకాలు)
5. కుంభాకార/పుటాకార కటకంతో ప్రతిబింబ స్థానం నిర్ణయించే కిరణ చిత్రాలు
6. హ్రస్వ దృష్టి – లక్షణం – సవరణ
7. దీర్ఘ దృష్టి – లక్షణం – సవరణ
8. పట్టకం ద్వారా వక్రీభవనం
9. నిరోధాల శ్రేణి మరియు సమాంతర సంధానము
10. ఎలక్ట్రిక్ మోటార్ బ్లాక్ డయాగ్రం
11. A.C. జనరేటర్ బ్లాక్ డయాగ్రం
12. D.C. జనరేటర్ బ్లాక్ డయాగ్రం

## భౌతిక శాస్త్రం – విద్యాప్రమాణం-6 ప్రశ్నలు

**(నిత్యజీవిత వినియోగం/అభినందన)**

1. విశిష్టోష్ణం పాత్రని ఎలా అభినందిస్తారు ?
2. ఫ్రిజ్ నుండి బయటకు తీసిన పుచ్చకాయ ఎక్కువ సమయం పాటు చల్లదనాన్ని నిలుపుకోవడంలో విశిష్టోష్ణం పాత్ర తెల్పండి.
3. గోళాకార దర్పణాల పాత్రను ఎలా అభినందిస్తారు ?
4. కుంభాకార దర్పణాన్ని రియర్ వ్యూ మిర్రర్ గా ఉపయోగిస్తారు. ఎందుకు ?
5. కిరణ చిత్రాలను గీయడంలో ఫెర్మాట్ సూత్రం పాత్రను అభినందించడం
6. నక్షత్రాలు ఎందుకు మిణుకు మంటూ మెరుస్తాయి ?
7. మంటకు వెనుక వైపు వస్తువులు ఊగుతున్నట్లు కనిపిస్తాయి. ఎందుకు ?
8. వజ్రం ప్రకాశించుటకు కారణం ఏమిటి ?
9. సిలియరి కండరాల పాత్ర
10. నిత్య జీవితంలో విద్యుత్ సరఫరా ఓవర్ లోడ్ వల్ల ఫలితాలను ఎలా ఎదుర్కోవాలి ?
11. ఇండ్లలో విద్యుత్ సర్క్యూట్ లలో ఫ్యూజ్ పాత్రను ఎలా అభినందిస్తారు ?
12. ఫారడే నియమాల అనువర్తనాలు
13. విద్యుత్ క్షేత్రం, అయస్కాంత క్షేత్రాల మధ్య సంబంధం వల్ల ప్రపంచగతులు ఏ విధంగా మార్పు చెందుతాయి ?

IGNITE PHYSICS THINK BETTER
ignitephysics.weebly.com